నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 05 మార్చి 2025 | పేజీలు 8

## వీసీల రాజీనామాలపై విచారణకు పట్టుబట్టిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వీసీల రాజీనామాలపై శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.. 17 మంది విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల బలవంతపు రాజీనామాలపై మండలి స్పీకర్ ద్వారా మంత్రి లోకేష్‌కు ఆధారాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గవర్నర్ ఆమోదంతో మాత్రమే యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్లను నియమించడం, తొలగించడం జరుగుతుందన్నారు. వైస్ చాన్సలర్లను రాజీనామాలు చేయమని చెప్పడానికి ఏ సంబంధం లేని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యార్ ఎడ్యుకేషన్‌కు, ప్రభుత్వానికి ఏమీ హక్కు ఉందని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి తెలుగుదేశం పార్టీ రాజకీయ కుట్రేనన్నారు. జూన్ 26వ తేది నుంచి జూన్ 30 వరకు కేవలం -మిగతా 2లో

స్వచ్ఛాంధ్ర దిశగా..


# ఏపీ ప్రభుత్వం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర దిశగా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుందని మంత్రి నారాయణ అన్నారు. 2047 నాటికి జీరో వేస్ట్ వాతావరణంలో నివసించేలా అవసరమైన లక్ష్యాలను పెట్టుకున్నామన్నారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో జరుగుతున్న 12వ ఆసియా పసిఫిక్ రీజినల్ త్రీఆర్ సర్క్యులర్ ఎకానమీ ఫోరం సదస్సులో మంత్రి నారాయణ పాల్గొన్నారు. మంత్రితోపాటు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, స్వచ్ఛాంధ్ర ఎండీ అనిల్ కుమార్‌రెడ్డి హాజరయ్యారు. సమీకృత వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సంస్కరణలపై 3 రోజుల పాటు అంతర్జాతీయ సదస్సులో చర్చిస్తున్నారు. ఈ సదస్సుకు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్, పలు దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. కేంద్రమంత్రితో కలిసి వివిధ దేశాల పెవిలియన్‌లను మంత్రి ఆనారాయణ పరిశీలించారు. ఆ తర్వాత వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై ఏపీ విజన్‌ను సదస్సులో -మిగతా 2లో

చోద్యం చూస్తున్న అధికార గణం



కావలిలో పెట్రేగుతున్న


# రేషన్ మాఫియా !

**కావలి, మేజన్‌న్యూస్ :**

కావలి నియోజకవర్గం మధ్యమే కాకుండా ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఉచిత బియ్యాన్ని కూడా నియోజకవర్గంలో కొంత మంది రేషన్ మాఫియాగా ఏర్పడి పేదలకు అందాల్సిన బియ్యాన్ని కార్పొరేటర్ వారికి అక్రమంగా తరలిస్తూ.. లక్షల్లో దోపిడీ చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అనేకమైన మాఫియాను.. నూతనంగా అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం ఎక్కడ కూడా అన్యాయాలు, అక్రమాలు జరగకుండా చూసే బాధ్యత మాది.. అని చెప్పినప్పటికీ, ఇలాంటి వారి వలన ప్రభుత్వానికి రాజకీయ నాయకులకు చెడ్డపేరు తెస్తున్నారు. కానీ నియోజకవర్గంలో ఉన్న జిల్లా అధికారులు, నియోజకవర్గ అధికారులు, రాజకీయ నాయకులు మరెందుకు ఈ అవినీతిని అరికట్టలేకపోతున్నారు. ఇదిలా ఉండగా.. మద్యం కూడా ఏరులై పారుతోంది. ఎక్కడ చూసినా.. పొలాల్లో చూసినా.. గృహాల పక్కన చూసినా.. ఆర్టీసీ ఆవరణలో చూసినా.. మద్యం బాటిల్‌తో ఖాళీ గ్లాసులతో విచ్చలవిడిగా దర్శనం ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా కావలి నియోజకవర్గంలో ఉన్న రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు పక్క జిల్లాలకు సరఫరా చేస్తున్నారు. పక్క జిల్లాల వాళ్ళు ఈ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నప్పుడు ఇవి ఎక్కడి నుంచి వస్తున్నాయని అధికారులు ఆరా తీస్తే.. అవి కూడా కావలి నుండి వస్తున్నాయని విశ్వసనీయ సమాచారం అధికారులకు అందింది. అంతేకాకుండా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్ట మొదటిలో కావలిలో -మిగతా 2లో

## ఇంటికొక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలి

- ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు,
- అవసర సమాచారం అందివ్వండి
- రైతులు వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించుకునేందుకు వీలుగా మెగా మార్కెట్ యార్డ్ చేయండి
- నెల్లూరు జిల్లా తీర ప్రాంత మత్స్యకారుల కోసం మిని జెట్టీల నిర్మాణం చేపట్టండి
- శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షల మేరకు ఇంటికొక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్న లక్ష్యాన్ని సాధించడంలో మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజస్ (ఎంఎస్ఎంఈ) మంత్రిత్వ శాఖ క్రియాశీలకంగా పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంగళవారం అసెంబ్లీలో ఎంఎస్ఎంఈల స్థాపనలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఆమె పలు అంశాలను ప్రస్తావించారు. కోవూరు నియోజకవర్గంలో ఇఫ్కో కిసాన్ సెజ్, ఏపీఐఐసీ భూములతో పాటు కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి చెందిన 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ చొరవ చూపి ఎంఎస్ఎంఈ కింద ప్రోత్సాహ కాలు అందిస్తే స్థానికంగా పరిశ్రమలు స్థాపన ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్స హించేందికై ఎంఎస్ఎంఈల స్థాపనకు సంబంధించి ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ఓరియంటేషన్ శిక్షణ అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అటు రాయలసీమ -మిగతా 2లో

ఎంపీ చొరవతో రైల్వేస్టేషన్లలో

## సమస్యలకు పరిష్కారం



- ఎంపీ ప్రస్తావించిన రైల్వే సమస్యలపై స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం..
- ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని వెల్లడి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు జిల్లా పరిధిలోని రైల్వే స్టేషన్లలో నెలకొన్న కనీస వసతులపై దక్షిణ మధ్య రైల్వే స్పందించి పరిష్కరించింది. నెల్లూరు జిల్లా పరిధిలో రైల్వే స్టేషన్ల పరిధిలో నెలకొన్న కనీస మౌలిక వసతులపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు లేఖ రాశారు. కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు రైల్వేస్టేషన్‌లో నీటి సమస్యలు, కావలి రైల్వే స్టేషన్ పరిధిలో చెత్త తరలింపు, వర్షాకాలంలో నీటి లీకేజీలు, ట్యాప్ కనెక్షన్లు, స్టేషన్ పరిధిలో బెంచీల ఏర్పాటు, ప్రయాణికులు కూర్చునేందుకు సరైన వసతులు లేకపోవడం వంటి -మిగతా 2లో

# అధికారం మీదే.. నిగ్గు తేల్చండి !

### వైసీపీ నాయకుల సవాల్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ నాయకులు గిరిజన భూములు లాక్కున్నారంటూ.. తెలుగు దేశం నాయకులు చేసిన ఫిర్యాదుపై వాస్తవాలు తేల్చాలని రైతు సంఘం నాయకులు ఆరుగుంట ప్రభాకర్ రెడ్డి, వెంకటాచలం మండల పరిషత్ ఉపాధ్యక్షులు కోదండరామిరెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం సర్వేపల్లి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేపల్లిలో దాదాపుగా ఏడు, ఎనిమిది పరిశ్రమలు ఉన్నాయని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కానీ, ఎన్నడైన కానీ, ఫ్యాక్టరీ యాజమాన్యాల మీద దాడులు, దౌర్జన్యాలకు దిగిన చరిత్ర మాకు లేదన్నారు. గిరిజన భూములు పరిశ్రమల యాజమాన్యాలు ఆక్రమించి ఉంటే విడిపించి, గిరిజనులకు న్యాయం చేయండన్నారు. పరిశ్రమల వద్ద డబ్బులు వసూలు చేసుకునేందుకు, పేద గిరిజనులను అడ్డుపెట్టుకొని మాకు బురద అంటించి పబ్బం గడపాలనుకోవడానికి స్వస్తి పలకాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సర్వేపల్లిలో పరిశ్రమల యాజమాన్యాలు తల్లడిల్లిపోతున్నారన్నారు. పరిశ్రమలపై ఇదేవిధంగా దాడులు కొనసాగితే.. కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు మూతపడితే, స్థానికులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతారన్నారు. స్థానిక పరిశ్రమల యజమానుల పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు నిరంకుశ వైఖరితో ప్రవర్తిస్తూ.. వారు కోరిన వారిని ఉద్యోగాలలో నియమించుకోవాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు ఎవరైనా ఉంటే వారిని తొలగించాలని హుకుం జారీ చేయడంతో యాజమాన్యాలు తీవ్ర వేదనకు గురవుతున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తాము అధికారంలోకి ఉన్నప్పటికీ, పరిశ్రమల యాజమాన్యాల నుండి ఎన్నడూ ఇప్పటిలాగా డబ్బుల వసూళ్లకు పాల్పడలేదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మేము కోరిన వారికి ఉద్యోగాలు ఇవ్వమని ఏనాడు డిమాండ్ చేయలేదన్నారు. గిరిజన భూముల విషయంలో రాజకీయాలకతీతంగా, అధికారులు విచారణ చేపట్టి, బాధ్యులు ఎవరని తేలినా కఠినంగా శిక్షించాలన్నారు.

దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నా, ఎన్నడూ ఇంత దిగజారుడు రాజకీయాలు మా జీవితంలో చూడలేదన్నారు. తమపై బురద చల్లడం కాదు.. అధికారంలో ఉన్న మీరు పూర్తిస్థాయి విచారణ చేపించి, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలి తప్ప, అనవసర విమర్శలు చేయడం, అవాస్తవాలు మాట్లాడడం తగదని హితవు పలికారు.

# ప్రైవేటు ఏజెన్సీల భాగస్వామ్యంతో పార్కుల నిర్వహణ

### అదనపు కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజా పార్కుల నిర్వహణలో ప్రముఖ వ్యాపార సంస్థలను ప్రైవేటు ఏజెన్సీలుగా భాగస్వామ్యులను చేస్తూ పార్కుల నిర్వహణ చర్యలలో మెరుగైన మార్పులు తేనున్నామని అదనపు కమిషనర్ వైఓ నందన్ తెలియజేశారు. నగరానికి చెందిన వివిధ ప్రముఖ వ్యాపార సంస్థలకు చెందిన ప్రతినిధులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌లతో సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ వారితో మాట్లాడుతూ.. ప్రైవేటు ఏజెన్సీల ఆధ్వర్యంలో ప్రతి పార్కులో నూతనంగా వాచ్ మెన్, గార్డెనర్‌లను నియమించి పార్కుల నిర్వహణను మరింత ప్రణాళిక బద్ధంగా చేపట్టనున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలోని మొత్తం 64 పార్కులకు గాను 36 ప్రజాపార్కుల నిర్వహణలో భాగస్వామ్యం చేసేందుకు ప్రైవేటు ఏజెన్సీలను సిద్ధం చేస్తున్నామని, మరికొద్ది రోజుల్లో ఇతర ఏజెన్సీల నుంచి కూడా అనుకూలమైన స్పందన ఆశిస్తున్నామని అదనపు కమిషనర్ తెలియజేశారు. సమావేశంలో నెల్లూరు



నగర పాలక సంస్థ ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఈఈలు శ్రీనివాసరావు, శేషగిరిరావు, డీఈ సుధేష్ణ, లలిత జ్యువెలర్స్, చందన బ్రదర్స్, శుభమస్తు షాపింగ్ మాల్, యాక్ట్ సిటీ ఛానల్, జోయ్ అలుకాస్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, డీఆర్ ఉత్తమ్ హెూటల్ తదితర వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర దిశగా ఏపీ ప్రభుత్వం



(మొదటి పేజీ తరువాయి)

మంత్రి వివరించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధించాలనేది ఆంధ్రప్రదేశ్ లక్ష్యమన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర టార్గెట్‌గా ముందుకెళ్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు విడుదల చేసిన 2047 విజన్ డాక్యుమెంట్‌లో స్వచ్ఛాంధ్ర అనేది కీలక భూమిక పోషిస్తుందన్నారు. పరిశుభ్రత, పర్యావరణ సమతుల్యత, సమగ్ర ఆర్థిక వ్యవస్థ స్వచ్ఛాంధ్ర లక్ష్యాలుగా పెట్టుకున్నామన్నారు. వేస్ట్ మేనేజ్‌మెంట్, పొల్యూషన్ కంట్రోల్, వాతావరణ పరిస్థితులు సమతుల్యం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామన్నారు. దీంట్లో భాగంగా వ్యర్థాల నిర్వహణ ద్వారా ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి, బయో సీఎన్జీ ప్లాంట్స్ ఏర్పాటు, ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను నెలకొల్పుతున్నామన్నారు. 2047 నాటికి జీరో వేస్ట్ క్లైమేట్ రెసిడెన్స్ సాధించేందుకు ఏపీ కట్టుబడి ఉందన్నారు. జాతీయ, ంతర్జాతీయ భాగస్వామ్యంతో వేస్ట్ వాల్యూ సొల్యూషన్స్, క్లైమేట్ అర్బన్ ప్లానింగ్ ద్వారా సమీకృత వృద్ధి సాధించేలా ముందుకెళ్తామన్నారు. అటు అమరావతి నిర్మాణంలో ఉత్తమ పద్ధతులతో ఆకట్టుకునేలా సర్కులర్ ఎకానమీ దిశగా సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. స్వచ్ఛాంధ్ర అనేది కేవలం పరిశుభ్రత మాత్రమే కాదని.. భవిష్యత్తు తరాలకు నీరు, భూమిని పరిరక్షించాలనే ప్రతిజ్ఞతో పని చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సదస్సులో వివిధ దేశాలలో వేస్ట్ మేనేజ్‌మెంట్ కోసం తీసుకుంటున్న చర్యలను మంత్రి అధికారులు పరిశీలించారు. ఆ తర్వాత జైపూర్ సమీపంలోని సేవాపుర గ్రామంలోని లెగసీ వేస్ట్ రెమెడియేషన్ ప్లాంట్‌ను మంత్రి బృందం పరిశీలించింది. ప్రస్తుతం ఏపీలో 55 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ ఉంది.. దీన్ని వివిధ పద్ధతుల ద్వారా తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాజస్థాన్‌లో ఉపయోగిస్తున్న టెక్నాలజీని లెగసీ వేస్ట్ మేనేజ్‌మెంట్ కోసం ఉపయోగించుకునేందుకు అక్కడి విధానాన్ని మంత్రి బృందం పరిశీలించింది. మొదటి రోజు సదస్సులో వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై కేంద్రంతో కలిసి పని చేసేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్‌తో మున్సిపల్ శాఖ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులు ఒప్పందం చేసుకున్నారు.

### వీసీల రాజీనామాలపై విచారణకు
## పట్టుబట్టిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు రోజుల వ్యవధిలో 17 మంది వైస్ ఛాన్సలర్లు రాజీనామాలు చేస్తే ఎందుకు దీనిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించలేదని ప్రశ్నించారు. ఈ విషయాలన్నిటినీ ప్రశ్నిస్తుంటే మంత్రి లోకేష్ 2019లో వైసీపీ ప్రభుత్వంలో వీసీల రాజీనామాల విషయాన్ని ప్రస్తావించడం హాస్యాస్పదమన్నారు. అది టీడీపీ చేసిన తప్పిదాల కారణంగా కోర్టు నిర్ణయం ప్రకారం జరిగిన అంశమే తప్ప రాజకీయ అంశం కాదని, దానికి సంబంధించిన కోర్టు ఉత్తర్వులను చైర్మన్‌కి అందజేశారు. 2019 నుంచి యూజీసీ నిబంధనల ప్రకారం తమ ప్రభుత్వం యూజీసీ సెర్చ్ కమిటీ ఏర్పాటు చేసిన నిబంధనలు ప్రకారమే.. వైస్ ఛాన్సలర్లను నియమించడం జరిగిందన్నారు. 17 మంది వీసీల రాజీనామాలపై శాసనమండలికి తాము సమర్పించిన ఆధారాలను పరిగణలోకి తీసుకొని విచారణ జరిపించాలని మంత్రి లోకేష్‌ను చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎంపీ చొరవతో రైల్వేస్టేషన్లలో సమస్యలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలను ప్రస్తావించారు. ఇక నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ పరిధిలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాల్సిన ఆవశ్యకతను లేఖ ద్వారా తెలియజేశారు. అలాగే స్థానికంగా అపరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ వంటి కనీస వసతులపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని లేఖలో పేర్కొన్నారు. దాంతో పాటు మనుబోలు రైల్వేస్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలను కూడా ప్రస్తావించారు. ప్రయాణికుల అవసరార్థం వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఎంపీ కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రస్తావించిన సమస్యలను పరిశీలించిన జీఎం అరుణ్ కుమార్ జైన్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేసి సమస్యలను పరిష్కరించినట్లు ప్రత్యేక లేఖ విడుదల చేశారు. అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రయాణీకులకు ఎక్కడా అవస్థలు లేకుండా చూస్తామని, సిబ్బందిని కూడా అప్రమత్తం చేసి మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## ఇంటికొక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలు మొదలు ఇటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల వరకు రైతులు వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించుకునేందుకై మెగా అగ్రికల్చర్ యార్డ్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాలోని సముద్రతీర ప్రాంతంలో ఇసుక మేట కారణంగా మత్స్యకారులు సముద్రంలోకి పడవలు తీసుకెళ్లేందుకు అవస్థలు పడుతున్నారని, తీర ప్రాంతమంతా డెడ్జింగ్ చేయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో కోవూరు నియోజకవర్గ పరిధిలోని సముద్రతీర ప్రాంతంలో మిని జెట్టీల నిర్మాణం చేపట్టి మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రశ్నకు ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానమిస్తూ.. ప్రతి జిల్లాలలో ముగ్గురు ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్స్‌ను నియమించి ఎంఎస్ఎంఈ స్థాపన పట్ల ఆసక్తి చూపే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ పాలసీలు సంబంధించి అవసరమైన సమాచారం అందిస్తామన్నారు.

## కావలిలో పెట్రేగుతున్న రేషన్ మాఫియా



(మొదటి పేజీ తరువాయి)

బియ్యంతో అక్రమంగా తరలిస్తున్న లారీల లోడును అధికారులు పట్టుకొని ప్రభుత్వానికి అప్పచెప్పడం.. కేసులు పెట్టడం జరిగింది. అయినప్పటికీ ఈ ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. వీరిని అరికట్టడానికి ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ ఎందుకు అధికారులు మౌనంగా ఉన్నారో అర్థం కాని పరిస్థితి నెలకొందని స్థానికులు, ప్రజా సంఘాలకు అంతులేని మిలియన్ డాలర్ల ప్రశ్నగా నెలకొంది. కావున ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు వీటిపై దృష్టి పెట్టి సమగ్ర విచారణ జరిపించి, ఎక్కడ అక్రమ రేషన్, అక్రమ మద్యం ఉందో గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు నాయకులు కోరుతున్నారు.

# వైసీపీ పదవిని స్వీకరించజాలను

## ప్రజాసేవలో కొనసాగుతా : బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ వైసీపీ యుజవజన విభాగం అధ్యక్షుడుగా ఇటీవల అధిష్టానం ప్రకటించిన పదవిని తాను స్వీకరించజాలనని, గౌరవంగానే తిరస్కరిస్తున్నానని స్థానిక బిఎస్ఆర్ హాస్పిటల్ అండ్ ఎడ్యుకేషన్ కమిటీసొసైటి ఛైర్మన్, యువ పారిశ్రామికవేత్త, బొమ్మిరెడ్డి కుటుంబ ధృవతార బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. తనను ఈ పదవికి నియమించినట్లుగా పత్రికల్లో చూశానని, తన నిర్ణయం, తన అనుమతి, వ్యక్తిగత సమాచారం లేకుండా పత్రికలకు విడుదల చేశారని ఆయన పేర్కొన్నారు. నియామకానికి ధ్యన్యవాదాలని, అయితే మర్యాదపూర్వకంగానే తాను ఈ పదవిని స్వీకరించజాలనని తారక్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో తన పినతండ్రి, మాజీ జెడ్పి చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి వైసిపిలో ఉన్నందున ఆయనకు మద్ధతుగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి మేకపాటి విక్రమ్‌రెడ్డికి మద్ధతు తెలిపానని, తన వ్యక్తిగత కుటుంబసంబంధాలతోనే ఇచ్చిన మద్ధతేకానీ ఏ రాజకీయపార్టీ లేదా సిద్ధాంతాలకు అనుగుణంగా ఇచ్చింది కాదని బొమ్మిరెడ్డి స్పష్టం చేశారు. తాను రాజకీయాలకతీతంగా ప్రజలకు సేవలందించడంలో విశ్వాసం, నమ్మకం ఉంచుతున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక, వైద్య అభివృద్ధికోసం తన జీవితాన్ని అంకితంచయాలనుకుంటున్నానని, ఆమేరకు తనవంతుగా సేవలందిస్తానని తారక్ వెల్లడించారు. ఆత్మకూరులో దశాబ్దాలతరబడి ప్రజలసేవల్లో ఉన్న 3దపాలు ఎమ్మెల్యే అయిన బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి మనుమడుగా, మండలాధ్యక్షుడు, సర్పంచ్‌గా వ్యవహరించిన డాక్టర్ బొమ్మిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి–డాక్టర్ షకీలా దంపతుల కుమారుడుగా, మాజీ ఎమ్మెల్సీ, మాజీ జెడ్పి చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి అన్నకుమారుడుగా వారి స్ఫూర్తిని నేను కొనసాగించాలన్న ఆశయంతో ప్రజాసేవకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండేలా నిర్ణయించుకున్నానని తారక్‌నాథ్‌రెడ్డి వెల్లడించారు. మరోసారి వైఎస్ఆర్‌సిపికి నా వ్యక్తిగత గౌరవప్రదమైన ధన్యవాదాలు తెలుపుతున్నానని, నాదేశం, నారాష్ట్రం, నా ఆత్మకూరును ప్రేమించడం, ప్రజలకు సేవలందించడమే నా నిజమైన లక్ష్యం రాజకీయ పదవులకు అతీతంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ప్రజలకు సేవలందించడమే తన అసలైన ఆశయమని కూడా ఆయన పేర్కొన్నారు. తన ఏకైక అభిలాష తమ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడం, సామాజిక, ఆర్థిక, వైద్యరంగాల్లో అభివృద్ధి సాధించడంకోసం భగవంతుడు తనకు శక్తి, మేధస్సు, సామర్థ్యం ప్రసాదించాలని హృదయపూర్వకంగా కోరుకుటున్నానని ఆయన తెలిపారు. తాను ఎల్లవేళలా తనవంతుగా దేశ, రాష్ట్ర, ఆత్మకూరు ప్రజలు తనపట్ల ఉంచే నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం తనవంతుగా కృషిచేస్తానని తారక్‌నాథ్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఆర్టీసీ చైర్మన్‌కు ఘనసన్మానాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రీజనల్ ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి ప్రప్రథమంగా ఆత్మకూరుకు మంగళవారం విచ్చేసిన సన్నపురెడ్డి సురేష్‌రెడ్డికి ఆర్టీసీ అధికారులు, బిజెపి నాయకులు, వివిద గ్రామాల ప్రజలు, పలువురు కార్మికసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు కంది మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో సురేష్‌రెడ్డిని గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కంచి సుధాకర్‌రెడ్డి, బత్తల కృష్ణయ్య, వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, బాలయ్యనాయుడు, ఆర్టీసీ డిఎం కరిమున్నీసాబేగమ్, పలువురు కార్మికసంఘాల నాయకులు సురేష్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలు,





పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు ఆత్మకూరుకు విచ్చేసినసందర్భంగా ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్‌నాయకుడు, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు కంది మల్లికార్జునరెడ్డి, బిజెపి నాయకులు ఉప్పులూరు నరసింహులునాయుడు, కంచి సుధాకర్‌రెడ్డి, వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, డేగా పెంచలరెడ్డి, గౌరవరపు రమణారెడ్డి, బత్తల కృష్ణయ్య, కుంకు బాలయ్యనాయుడు, సంతోష్‌కుమార్, ఇఎంసి జగ్గారెడ్డి, వాయుగుండ్ల ఉమామహేశ్వరరావు, శ్రీనివాసాస్కూల్ కరస్పాండెంట్ గార్లపాటి సురేష్‌బాబు, డిపో ఏఎంఎఫ్ బాబూరావు, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ జోనల్ కార్యదర్శి ఎన్.వి.సుబ్బారావు, డిపో నాయకులు ఎం.చిన్నారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బిఎంఎస్ నాయకులు పెంచలరెడ్డి, రాఘవేంద్ర, తాళ్ళూరు చంద్రశేఖర్, పలువురు కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నెలలో మొదటి మంగళవారం ఆషా డే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలో పనిచేసే ఏఎన్ఎంఎస్, ఎంఎల్‌హెచ్‌పీలకు, ఆశాలకు వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై గ్రామాలలో నివసించే ప్రజ ఆరోగ్యాల పైన, గర్భిణీల పట్ల, జాగ్రత్తగా ఉండాలని టైం టు టైం చెకప్లలు చేయించాలని, ఎండలు ఎక్కువగా ఉన్నాయని, మండల ప్రజలకు ఆరోగ్యాల పట్ల,పలు సూచనలు సలహాలు ఇవ్వాలని డాక్టర్ డి.జనార్ధన్, డాక్టర్ బి.శ్రావణి వైద్య సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ టి.సొరకాయలశెట్టి, పిహెచ్ఎన్ ఎస్.పుష్పమ్మ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాజెక్టు ప్రాంతంలో భద్రత విధులు తప్పనిసరిగా ఉండాలి




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రాజెక్టు ప్రాంతంలో భద్రత విధులు తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ హెడ్ సునీల్ కుమార్ గుప్తా అన్నారు. మంగళవారం ప్రాజెక్ట్ యాజమాన్యం 54వ జాతీయ భద్రత దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విక్షిత్ భారత్‌కు భద్రత మరియు శ్రేయస్సు చాలా కీలకం అనే ఇతివృత్తాన్ని ప్రతిధ్వనిస్తూ, భద్రత మరియు శ్రేయస్సు పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటించిందన్నారు. భద్రత అత్యంత ముఖ్యమైనదని అందరికీ సురక్షితమైన కార్యస్థలం అందించడానికి మేము కృషి చేస్తున్నామని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ హెడ్ అన్నారు. భద్రత అంశంపై ఉద్యోగుల కోసం నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో నిశితంగా పరిశీలించిన చైర్మన్ సురేష్‌రెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ డిపోలో మంగళవారం ఆర్టీసీ నెల్లూరు రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పర్యటించి అన్ని విభాగాలను నిశితంగా పరిశీలించారు. సురేష్‌రెడ్డికి స్థానిక డిపోమేనేజర్ కరిమున్నీసాబేగమ్, పలువురు బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక డిపో ఆవరణ, గ్యారేజి ఆవరణ, భోజనశాల, మరుగుదొడ్లు, స్టోర్‌రూమ్, రిపేర్ల విభాగం, ఆయిల్‌బంక్, విశ్రాంతి గది తదితరాలను నిశితంగా పరిశీలిలించారు. కార్మికులనడిగి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలనుండి కొత్త బస్సులు కావాలని, శ్రీశైలం, విజయవాడలకు బస్సులు నడపాలని, బస్‌షెల్టర్లు నిర్మించాలని, బస్సుల వేగం పెంచాలని, బస్సుల కండిషన్ మెరుగుపరచాలని తదితర సమస్యలను కార్మికులు చైర్మెన్ సురేష్‌రెడ్డికి వివరించారు. డిపో ఆవరణను శుభ్రంగా ఉంచాలని, బస్సుల కండిషన్ మెరుగుపరచాలని సురేష్‌రెడ్డి స్థానిక డిఎంకు సూచించారు. మిగతా సమస్యలను రాష్ట్ర చైర్మెన్, రీజనల్ అధికారులతో చర్చించి పరిష్కారానికి ప్రాధాన్యతాక్రమంలో కృషిచేస్తానని సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు డిపోలో అధికంగా సమస్యలున్నాయని, కార్మికులు, నాయకులు, ప్రజలనుండి తెలుసుకున్నానని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్‌నాయకుడు, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు కంది





మల్లికార్జునరెడ్డి, బిజెపి నాయకులు ఉప్పులూరు నరశింహులునాయుడు, కంచి సుధాకర్‌రెడ్డి, వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, డేగా పెంచలరెడ్డి, గౌరవరపు రమణారెడ్డి, బత్తల కృష్ణయ్య, కుంకు బాలయ్యనాయుడు, సంతోష్‌కుమార్, ఇఎంసి జగ్గారెడ్డి, వాయుగుండ్ల ఉమామహేశ్వరరావు, శ్రీనివాసాస్కూల్ కరస్పాండెంట్ గార్లపాటి సురేష్‌బాబు, డిపో ఏఎంఎఫ్ బాబూరావు, ఆర్టీసీ ఎంప్లాయీస్‌యూనియన్ జోనల్‌కార్యదర్శి ఎన్.వి.సుబ్బారావు, డిపో నాయకులు ఎం.చిన్నారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బిఎంఎస్ నాయకులు పెంచలరెడ్డి, రాఘవేంద్ర, తాళ్ళూరు చంద్రశేఖర్, పలువురు కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు కచ్చితంగా చెయ్యాలి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను కచ్చితంగా నిర్వహించి నిర్దేశిత లక్ష్యాల ప్రకారం నిశ్చయ్ పోర్టల్లో పొందు పరచాలని అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాదర్ వలి తెలియజేశారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ల్యాబ్ టెక్నీషియన్ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అందరూ ల్యాబ్ టెక్నీషియన్స్ నిర్ణీత సమయానికి హాజరు కావాలని తెలియజేశారు. జిల్లా మలేరియా అధికారిణి ఇ.హుసేనమ్మ మాట్లాడుతూ.. ల్యాబ్ టెక్నీషియన్ అందరూ నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం రక్త నమూనాలు సేకరించి సరియైన ఫలితాలను సకాలంలో అందజేయాలని తెలియజేశారు. ఈ నెలలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంఎండీపీ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. లక్ష్యాలు సాధించే క్రమంలో వైద్యాధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో చికెన్ గున్యా అనుమానిత కేసులు ప్రబలుతున్న కారణంగా ఏఎన్ఎంలు లార్వా సర్వే ఖచ్చితంగా నిర్వహించాలని తెలియజేశారు. జిల్లా గణాంక అధికారి సహన మాట్లాడుతూ.. హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో ల్యాబ్ టెక్నీషియన్ నిర్వహించిన పరీక్షలను సరియైన పద్ధతులలో నమోదు చేయవలసిందిగా తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంఓలు, నెల్లూరు జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# కుటుంబానికి ఆర్థికసాయమందిచిన స్వచ్ఛంద సేవా సంస్థలు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం వడ్డీపాలెం కనకదుర్గమ్మ ఆలయం పక్కన నివాసం ఉంటున్న నిరుపేదలైన కోటేశ్వరి– వెంకటేశ్వర్ల కుటుంబం ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గృహం పూర్తిగా కాలిపోవడంతో కట్టుబట్టలతో నిరాశరలైనారు. విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సేవా సంస్థ రత్తమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు విశ్రాంతి లెక్చరర్ ఎంవీ ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు వంట సామాగ్రి అందించారు. దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి ఆదుకోవడంతో కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రత్తమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం ఎంత ముఖ్యమో అలాగే ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారికి తన దాతృత్వాన్ని చాటుకొనుటకు సహాయం అందించే విధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి వసతి గృహ సంక్షేమ అధికారి షేక్ బాషా విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు, డిప్యూటీ తహసిల్దార్ మొగల్ సిరాజ్ బెగ్, సంయుక్త సేవ సంస్థ సురేంద్ర హ్యాపీ సేవా సంస్థ ఘనిబాష హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు.

# విద్యుత్ సంస్థకు పిల్లర్.. లైన్‌మ్యాన్

- ప్రతి ఇంట వెలుగులు నింపేవాడు లైన్‌మ్యాన్
- విద్యుత్ శాఖ ఎస్ఈ వి. విజయన్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు విద్యుత్ భవన్‌లోని స్కాడా బిల్డింగ్‌లో లైన్ మ్యాన్ దినోత్సవ వేడుకలను మంగళవారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఎం.శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థకు ఓ అండ్ ఎం (ఆపరేషన్, మెయింటనెన్సు) సిబ్బంది పిల్లర్ లాంటి వాళ్లు కొనియాడారు. ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా మార్చి 4వ తేదీని లైన్‌మ్యాన్ దినోత్సవంగా పరిగణించబడుతుందని తెలిపారు. విద్యుత్ సిబ్బంది ఉద్యోగం చాల జాగ్రత్తగా చేయాలని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, సునీల్, కిరణ్, డివిజన్‌లోని అసిస్టెంట్ ఇంజనీర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఢిల్లీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వర్క్‌షాపులో..

# ఆత్మకూరు జడ్పీటీసీ సభ్యురాలు పెమ్మసాని




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఢిల్లిలో నిర్వహించిన రెండు రోజుల వర్క్ షాపులో ఆత్మకూరు జడ్పీటీసీ సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున జిల్లా నుండి జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆత్మకూరు జడ్పీటీసీ సభ్యురాలు పెమ్మసాని ప్రసన్న లక్ష్మిని వర్క్ షాపుకు ఎంపిక చేసి ఢిల్లీకి పంపించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళా సాధికారత, మహిళా భాగస్వామ్యం, మహిళా సహకారం, మహిళ హక్కులు తదితర అంశాలపై అవగాహన, చర్చించేందుకు ఈ వేదికలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆమె పేర్కొన్నారు.

# బహిరంగ వేలం పాట



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఆర్థిక సంవత్సరం 2025–26 సంవత్సరంకు సంబంధించి ఐదోసారి బహిరంగ వేళం పాటలు జరిగింది. ఈ వేలం పాటలో కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాలు అమ్ముకునే హక్కు, భక్తులు సమర్పించు వస్త్రములు, కళ్యాణ మండపం హక్కు సంబంధించిన ఇ–టెండర్ బహిరంగ వేలం పాటలు, సీల్ టెండర్లు జరిగాయి. వీటిలో ఇ– టెండర్లు, ఆన్‌లైన్‌లో ఎవరు దాఖలు చేయలేదని బహిరంగ వేలం పాటలు, సీల్డ్ టెండర్లు జరిగి పై పాటలు ఖరారు అయ్యాయని ఆలయ కార్యిర్వహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారిగా పూడిపత్రి గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి ఎన్.శ్రీధర్ నాయుడు పాల్గొనడం జరిగింది. పై కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, టెండర్ దారులు పాల్గొనడం జరిగిందని సహాయా కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి తెలిపారు.

## కృష్ణపట్నం రిలయన్స్ భూముల్లో చుక్కలదుప్పిలు లేవు

- జిల్లా అటవీ శాఖ అధికారులు స్పష్టం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం రిలయన్స్ భూముల్లో ఎలాంటి చుక్కల దుప్పిలు జాడ కనపడలేదని జిల్లా అటవీశాఖ అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం ఈ భూముల్లో వన్యప్రాణి జంతువులు ఉన్నాయని తాము చూసామని సమాచారం కొంతమంది బయట చెప్పడంతో విషయం తెలుసుకున్న అటవీశాఖ ఆఫీసర్లు వెంటనే చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అధికారుల బృందం ఆ భూముల్లో తనిఖీలు చేసింది. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు ఎక్కడ కూడా ఈ జంతువులు లేవని పేర్కొన్నారు. కనబడితే వాటి సంరక్షణకు ప్రాజెక్ట్ అధికారులు తీసుకోవలసిన చర్యల పట్ల సూచనలు సలహాలు ఇచ్చినట్లు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎంఈఓ కార్యాలయ సిబ్బంది సిఆర్ఎంటిలు బాధ్యతగా విధులు నిర్వహించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంఈఓ 2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో సిబ్బంది సిఆర్ఎంటిసి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధుల్లో సమయపాలన పాటిస్తూ నిబంధనలు మేరకు పని చేయాలన్నారు. క్లస్టర్లకు సంబంధించి సమగ్ర సమాచారంతో అందుబాటులో ఉండాలన్నారు. 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి స్టూడెంట్స్ కిడ్స్ నాణ్యతను పరిశీలిస్తూ క్లస్టర్లకు చేర్చేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే మండలంలోని వెంకటరావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు.

# ఏబీఎం చర్చి ఆస్తులను పరిరక్షించాలని తహసీల్దారుకు వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని బర్డిట్ మెమోరియల్ సెంటనరీ బాప్టిస్టు (బీఎంసీబీ) చర్చికి సంబంధించిన ఆస్తులు అన్యాకాంతం కాకుండా వరరక్షిం చాలని కోరుతూ మంగళవారం సంఘ సభ్యులు తహసీల్దారు సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమెరికన్ బాప్టిస్టు సంస్థ వారు ఉదయ చర్చి నిర్మాణం చేసి దానికి అనుబంధంగా పలు సర్వేనెంబర్లలో 10 ఎకరాల స్థలాన్ని ఏర్పాటు చేసిందన్నారు. దానిని కొందరు విక్రయించగా మరికొందరు విక్రయించి మోనహరితమైన రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. సంఘ సభ్యులమైన తామందరం కలిసి అడ్డుకోగా తమపై కేసులు పెట్టారన్నారు. తాము కూడా వారిపై కేసులు పెట్టగా ఆరు నెలలు వాదోపవాదనల తరువాత ఉదయగిరి కోర్టులో విచారణ జరిగి తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చాడన్నారు. అలాగే ఇటీవల మద్రాసు హైకోర్డు 30 ఏళ్లపాటు సుదీర్ఘ వాదనలు విని అమ్ముకున్న వారిపై కేసులు పెట్టి ఏలాంటి విక్రయాలు చెల్లుబాటు కావని గతేడాది డిసెంబరులో తీర్పు ఇచ్చిందన్నారు. ఎవరైనా చర్చి స్థలాలను ఆక్రమించినా, నిర్మాణాలు చేపట్టినా చట్టరిత్యా శిక్షార్హులు అవుతాడన్నారు. కావున అధికారులు తగిన చర్యలు తీసుకొని చర్చి అస్తులను కాపాడాలని కోరారు. అలాగే సబ్ రిజిస్టర్ కార్యాలయం పోలీస్ స్టేషన్లలో వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భద్రత ప్రమాణాలు పరిశ్రమల అభ్యున్నతికి కారణాలు




**అదాని కృష్ణపట్నం పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ జగదీష్ పటేల్**

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భద్రతా ప్రమాణాలు పరిశ్రమల అభ్యున్నతికి కారణాలు అవుతాయని అదాని కృష్ణపట్నం పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ అన్నారు. మంగళవారం కృష్ణపట్నం పోర్టు నందు జాతీయ భద్రత దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా చేశారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని సీఈఓ అన్నారు. ప్రాంతంలో సుస్పష్టంగా కనిపించాలన నిబద్ధతతో ప్రతి ఒక్కరూ విధిగా పని చేయాలని చెప్పారు. ఏదైనా దురదృష్టకర సంఘటన జరిగితే ఆ వ్యక్తి యొక్క కుటుంబం ఎక్కువగా ప్రభావితమవుతుంది కాబట్టి పని ప్రదేశంలో ప్రమాదాలు, ప్రమాదాల నుండి తనను తాను రక్షించుకోవాలి. అందువల్ల ప్రమాదకర ప్రవర్తనలను తొలగించడం ద్వారా భద్రత అనేది వ్యక్తిగత అజెండా అని ఆయన అన్నారు. ఎకెపిఎల్ బృందం మార్చి 4 నుండి 10 వరకు 54వ జాతీయ భద్రతా వారోత్సవ వేడుకలను 'అభివృద్ధి చెందిన భారత దేశానికి భద్రతా, ఆరోగ్యం చాలా అవసరం' అనే ఇతివృత్తంతో జరుపుకుంటోందన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో స్పందించిన రైల్వే అధికారులు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు బజారు నుండి కొత్తూరు గ్రామం మీదుగా కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు వెళ్ళే మార్గం మధ్యలో ఉన్న రైల్వే రోడ్డు మార్గం గత కొన్ని సంవత్సరాలుగా సరియైన మార్గం లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న ప్రజలు, భక్తుల అవస్థలను గమనించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చొరవ తీసుకొని రైల్వే ఉన్నతాధికారులకు ప్రజల సమస్యలను వివరించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా రైల్వే ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. గ్రామస్తులు మండల ప్రజలు ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డికి రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# లక్ష్యాలను అధిగమించాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వైద్య ఆరోగ్య సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలను ఈ నెల ఆఖరి నాటికి నూరు శాతం అధిగమించాలని మండల వైద్యాధికారి శివ కల్పన పేర్కొన్నారు మంగళవారం స్థానిక పాత సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వైద్య ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వేలను పూర్తి చేసి తల్లి బిడ్డల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అమ్మితే వెంటనే నగదు..



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం రైతు భరోసా శిక్షణ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో రైతులకు శుభవార్త తెలిపింది. మండల వ్యవసాయ అధికారి హరి కరుణాకర్ రెడ్డి, చౌటపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జల్ది రవిచంద్ర మాట్లాడుతూ.. ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బు జమ అవుతుందని వెల్లడించారు. శిక్షణలో గ్రామ వ్యవసాయ సహాయకులు, సాంకేతిక నిపుణులు విల్సన్ ఇజ్రాయిల్ నిస్సి పాల్గొని రైతులు దళారుల మోసాలకు గురికాకుండా, ప్రభుత్వ మద్దతు ధరను పూర్తిగా పొందేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ రంగ కొనుగోలు కేంద్రాలను మరింత బలోపేతం చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ శిక్షణలో అనేక మంది రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం మరింత ముందుకువచ్చిందన్న వార్త హర్షాతిరేకాలను రేకెత్తిస్తోంది.

# వీఎస్‌యూ పరిశోధన అభివృద్ధికి కేంద్ర భూవిజ్ఞాన శాఖ మద్దతు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్శిటీ (వీఎస్‌యూ) వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, కేంద్ర భూవిజ్ఞాన శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం. రవిచంద్రన్‌ను కలుసుకుని, భూవిజ్ఞాన పరిశోధనలో భాగస్వామ్యం పై చర్చించారు. వీఎస్‌యూ విద్యార్థులకు పరిశోధనా అవకాశాలను పెంచేందుకు కేంద్ర భూవిజ్ఞాన శాఖ మద్దతు అందించనుంది. భవిష్యత్తులో ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు, అధునాతన ప్రయోగశాలలు, శాస్త్రీయ సమావేశాలు, వర్క్‌షాప్‌లు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు.

# అంబేద్కర్ గురుకులంలో ప్రవేశానికి ఆహ్వానం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని ఆదురుపల్లిలో గల డా. బీఆర్ అంబేద్కర్ గురుకులంలో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ఈనెల 6వ తేదీతో ముగియనున్నట్లు ప్రిన్సిపల్ శైలజ కుమారి తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత పత్రాలు సమర్పించి ముందుగా ప్రవేశ పరీక్షకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. సమాచారం కోసం గురుకుల కార్యాలయాన్ని సంప్రదించాల్సిందిగా కోరారు.

# స్మశాన స్థలానికి హద్దులు చూపాలని వినతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మాసాయిపేట గ్రామంలో ఉన్న ముస్లిం స్మశాన స్థలానికి హద్దులు చూపాలని పలువురు ముస్లింలు మంగళవారం తహసిల్దార్ సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ పెద్దల కాలం నుంచి బస్టాండ్ సెంటర్లోని స్థలంలో తమకు కుటుంబాల్లో చనిపోయిన వారిని ఖననం చేస్తున్నామన్నారు. కాని ఆ స్థలం ప్రస్తుతం ఆక్రమణకు గురి కావడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించి స్మశాన స్థలానికిహద్దులు ఏర్పాటు చేయాలని వారు కోరారు. స్పందించిన తాసిల్దార్ సిబ్బందిని పంపి పరిశీలన చేసి న్యాయం చేస్తామన్నారు.

## వినికిడి ప్రత్యేక పరీక్షలు .. అవగాహన సదస్సు




**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని రంగ మహల్ థియేటర్ వద్ద ఉన్న సాయిరాం మల్టీ స్పెషా లిటీ ఆసుపత్రి నందు సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ యుగంధర్ సమావేశం నిర్వహించి వినికిడి లోపం ఉన్న కొంతమంది రోగులకు చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనిషికి పంచేంద్రియాలలో చెవులు పని చేయకపోతే ఎంతటి ఇబ్బందులు ఎదురవుతాయో అనుభవిస్తున్న వ్యక్తులకే అర్థమవుతుందనారు. ఇప్పుడు ఉన్నటువంటి ఆధునాతన టెక్నాలజీతో చెవిటితనాన్ని కూడా దూరం చేసే విధంగా పరికరాలు లభ్యమవుతున్నాయి. చెవిలోపల సమస్య ఉన్నప్పుడు సొంత ప్రయోగాలకు పోకుండా వెంటనే డాక్టర్లను సంప్రదిస్తే ఫలితం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### 10వ తేదీ లోపు చర్చలకు పిలిస్తే సరే..

## లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాకు సిద్ధం




**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని గంగవరం మండలం కేంద్రం నందు ఐఎఫ్టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి మాట్లాడా రు.. గత వైసిపి ప్రభుత్వంలో అంగన్వాడీ సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు చేస్తుంటే టిడిపి ప్రభుత్వం మేమున్నాము మమ్మల్ని గెలిపించండి మీ సమస్యలు పరిష్కారం చేస్తామని భరోసా ఇచ్చారు. ఆమాటలు నమ్మి మేమందరం కూడా తెలుగుదేశం ప్రభుత్వం అనుబంధమైన జనసేన బిజెపి ప్రభు త్వాలను నమ్మి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడం జరిగింది. కానీ అధికారం చేపట్టి తొమ్మిది నెలలు కావస్తున్నా ఇప్పటివరకు అంగన్వాడీ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం పూనుకోలేదు అందువలన మేము ఈ నెల 10వ తేదీ విజయవాడ నందు మహా ధర్నాకు పిలుపును ఇస్తున్నామన్నారు. 10వ తేదీ లోపల మా అంగన్వాడీలను కూటమి ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరిస్తామంటే సరే, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా మహా ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పూతలపట్టు లోఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ తనిఖీ



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** ఉదయం 11 గంటలకు స్టేట్ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి, తమ సిబ్బందితో బాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్ వాడి స్కూల్, బియ్యం గూడన్, రేషన్ దుకాణాలు సందర్శించి తనికీ చేసారు వీరి వెంట ఎంఆర్ఓ గుర్రప్ప, రెవిన్యూ సిబ్బంది సోషల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు. డాక్టర్ ప్రియాంక ఎంబిబిఎస్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ వారిని సాదరంగా ఆహ్వానించారు. గర్భవతులకు, బాలింతలకు అందే పోషకాహారం, వాటి పరిమాణం గురించి ఆశా కార్య కర్తలకు తెలియ చేసారు. తదుపరి డాక్టర్ ప్రియాంక ఎంబిబిఎస్, శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ వారు చైర్మన్‌ని ఘనంగా సన్మానించారు అలాగే అందరితో కలిసి గ్రూప్ ఫోటో తీసుకున్నారు.

## అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులు సాధించండి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులు కావాలని టిడిపి మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సొంత నిధులతో కొనుగోలు చేసిన పరీక్ష సమగ్రిని మండలంలోని 9 ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిందు మాధవి ,మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, కోర హరి ప్రసాద్ నాయుడు, లెక్కల సురేంద్ర నాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, అక్కు దేవరాజులు, వెంకటేష్ నాయుడు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నేత గుమ్మడిపూడి దశరచారికి పరామర్శ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తెలుగు దేశం పార్టీ బీసీ నాయకుడు గుమ్మడిపూడి దసరదాచారి అనారోగ్యంతో తిరుపతిలో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నరు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ బడ్జెట్ ప్రజా ఆమోదమైనది

**- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం 2025- 2026 వార్షిక బడ్జెట్‌కు సంబంధించి రూ.3.22 లక్షల కోట్లతో ప్రజామోదమైన ప్రజారంజక మైన బడ్జెట్ను ప్రవేశపె ట్టిందని, ఇలాంటి బడ్జెట్ పై వైకాపా నాయకులు విమ ర్శలు చేయడం విడ్డూరంగా ఉందని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కె వరుణ్ కుమార్ విమర్శిం చారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడాతూ గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం అప్పులను తీరుస్తూ ఆదాయాన్ని పెంచుతూ అభివృద్ధి, సంక్షేమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గొప్పగా 3.22 లక్షల కోట్లతో బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం గొప్ప విషయం అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో 2023-24 ప్రవేశ పెట్టిన బడ్జెట్ తో పోలిస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ ఉన్నతంగా ఉందని, అన్ని రంగాలకు అవసరమైన మేర గత ప్రభుత్వం కంటే ఎక్కువ కేటాయింపులు చేసిందన్నారు. ప్రధానంగా గత వైకాపా ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలకు 10,214 కోట్లు కేటాయించగా.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం 14,182 కోట్లు కేటాయించిందన్నారు, గ్రామీణాభివృద్ధికి గత ప్రభుత్వం 15, 000 కోట్లు కేటాయించగా ప్రస్తుత ప్రభుత్వం 18 వేల కోట్ల కేటాయి చిందని, సాగునీటిపారుదల, వరద నియంత్రణకు గత ప్రభుత్వం 8,300 కోట్లు కేటాయించగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం 18 వేల కోట్ల కేటాయించిందన్నారు. పరిశ్రమల కోసం గత ప్రభుత్వం 88 కోట్ల కేటాయించగా.. అభివృద్ధి కాంక్షించే కూటమి ప్రభుత్వం రూ.3,186 కొత్త కేటాయించింది అన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు గత ప్రభుత్వం 14,000 కోట్లు కేటాయించగా, కూటమి ప్రభుత్వం 19,264 కోట్లు కేటాయించిందన్నారు. సంక్షేమ శాఖల కోసం గత ప్రభుత్వం 36 వేల కోట్ల కేటాయించగా.. కూటమి ప్రభుత్వం 52,812 కోట్లు కేటాయించిందన్నారు. రాష్ట్రంలో ప్రధాన శాఖలకు చేపట్టిన కేటాయింపులు తెదేపా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. 2014-2019 మధ్య రాష్ట్రాన్ని ఆర్థికంగా మంచి స్థితిలో ఉంచగా.. 2019-24 ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. గత ప్రభుత్వం ప్రతి బడ్జెట్లోను అంచనాల కంటే తక్కువగా వ్యయం చేయగా.. కూటమి ప్రభుత్వం అంచనాలు మించి వ్యయం చేసిందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముందుకెళుతుందని, ఇందుకు తగ్గట్లే బడ్జెట్లో కేటాయింపులు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటికే దీపం-2 విజయవంతంగా అమలు చేస్తున్నామని, చేనేత కార్మికులకు జీఎస్టీ రద్దు చేశామని, గీత కార్మి కులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించామని, రోడ్లన్నీ గుంతలు లేకుం డా బాగు చేశామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామని, రాజముద్రతో పట్టా పాస్ బుక్ లో అందిస్తున్నామన్నారు. ఇలా అన్ని రంగాల్లో 9 నెలల్లోనే విజయవంతంగా కూటమి ప్రభుత్వం దూసుకెళ తుందని.. విజయాలను చూసి ఓర్వలేక వైకాపా నాయకులు అనవసర విమర్శలు చేస్తున్నారన్నారు. వైకాపా నాయకులకు చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్ పై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ చేశారు. విలేక రుల సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రి, మాజీ కార్పొరేటర్ శంకర్, బీసీ నాయకులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




## స్పోర్ట్స్‌లో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**- కోచ్ ఎస్.కె. అబ్దుల్ జలీల్**

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు స్పోర్ట్స్ నందు మంచి అవకాశాలు ఉన్నాయని, కావున వీటిని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకొని ఎదగాలని కోచ్ ఎస్.కె. అబ్దుల్ జలీల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ క్యారమ్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అండ్ రెఫరీ పానెల్ కోచ్ ఎస్.కె. అబ్దుల్ జలీల్, డాక్టర్ సాజిద ఆహ్వానం మేరకు మంగళవారం ఉదయం మల్టీ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం నందు ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అప్సా), ఆర్కే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ తరపున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 27వ ఆల్ ఇండియా పోస్టల్ క్యారమ్స్ టోర్నమెంట్ 2024 -25 గురించి పిల్లల్ని ఉద్దేశించి జలీల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భవిష్యత్తు ప్రణాళికలు, స్పోర్ట్స్ నందు పిల్లలకు గల అవకాశాల గురించి తెలియజేశారు. భవిష్యత్తులో స్కూల్ తరపునుంచి కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తామని, తన ప్రణాళికలో భాగంగా తెలిజేశారు. ఆర్కే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్.తాతి రెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 27వ ఆల్ ఇండియా పోస్టల్ క్యారమ్స్ టోర్నమెంట్‌ను విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల నందు ఆసక్తి కనబర్చి, క్రీడలలో మంచి ప్రతిభ కనబరిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.తాతి రెడ్డి రామకృష్ణారెడ్డి, అనగని రెడ్డప్ప, రవిచంద్ర బాబు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రానున్న మహిళా దినో త్సవాన్ని పురస్కరించుకొని పెద్దపంజాణి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేయనున్నట్లు, పెద్దపంజాణి పోలీసులు, ఉపాధ్యాయులు తెలిపారు.

## కాణిపాకం గణనాథుని సేవలో మాజీ మంత్రి రోజా



**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వ యంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్ కె రోజా మంగ ళవారం ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద, ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, వేదపండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే ఆశ్వరచన చేసిన తరువాత ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి చేతులు చేతులు మీదగా చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు,అందజేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఆలయ ట్రస్టు బోర్డు మాజీ చైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**- ఏఎస్ఐ చంద్రబాబు**



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనదారులు అంద రూ తప్ప నిసరిగా హెల్మెట్ ధరించాలని ఏఎస్ఐ చంద్ర బాబు అన్నారు. మండల పోలీస్ స్టేషన్ ఎదురు గా మదనపల్లి -పలమనేరు రహదారిపై వెళ్తున్న పలు ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డు నియమాలను పాటిం చకుండా అతివేగంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గుర వుతున్నారని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వలన ప్రమాదం నుండి బయటపడవచ్చని అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ వినియోగించాలని లేకుంటే అధిక మొత్తంలో జరిమానాలు తప్పవని ఏఎస్ఐ హెచ్చరించారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి పరిధి లోని చిన్న కొండా మారి సమీపంలో గల విశా లాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు స్వామి అమ్మవార్లకు అభిషేకాలు అలంకరణ గావించారు. పలు ప్రాంతాల నుంచి అధిక సం ఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్ల పూజారి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ దాత మనోహర్ ఆధ్వర్యంలో కాశీ విశ్వేశ్వర స్వామి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

# ఆర్టీసీ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కృషి


## విలీనంపేరుతో ఆర్టీసీని విధ్వంసం చేసిన వైసీపీ : రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రీజనల్‌లో ఆర్టీసీ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి తాను అత్యంత ప్రాధాన్యతా క్రమంగా శ్రద్ధగా, పట్టుదలగా కృషిచేస్తానని, గత వైసిపి ప్రభుత్వం విలీనంపేరుతో ఆర్టీసీ మనుగడను విధ్వంసం చేసిందని రాష్ట్ర బిజెపి సీనియర్ నేత, నెల్లూరు ఆర్టీసీ రీజనల్ చైర్మెన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళవారం ఆత్మకూరుకు విచ్చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. హైదరాబాదుకు బస్సులను రద్దుచేశారని, కర్నూలు మీదుగా నడపాలని కోరినా పట్టించుకోవడం లేదని, నైట్ సర్వీస్ బస్సులు ఆత్మకూరు పట్టణంలోకి రావడం లేదని, కొత్త బస్సులు ఇవ్వడవ లేదని, బస్సుల వేగం తగ్గించినందున ప్రయాణీకులు ఇతర డిపోలో బస్సులను ఆశ్రయిస్తున్నారని, పగటివేళ్ళ ఉదయగిరి, డిసిపల్లి, మర్రిపాడులకు వెళ్ళాలంటే నెల్లూరుపాళెంకు ఆటోల్లో వెళ్లి అక్కడ బైపాస్ బస్సులు ఎక్కాల్సివస్తుందని, చెన్నైకు హైటెక్‌బస్సు నడపాలని, డిపోలో ఉన్న పలు సమస్యలను కార్మికులు, ప్రజలు, నాయకులు ఏకరువుపెట్టారు. అనంతరం సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు డిపోలో ఆర్టీసీ పరంగా అధికంగా సమస్యలున్నాయని, తాను రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డితో, రీజనల్ అధికారులతో, రాష్ట్ర ఆర్టీసీ చైర్మెన్‌తో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అతిపెద్ద కార్మిక సంస్థ ఆర్టీసీ గతంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శం కాగా వైసిపి ప్రభుత్వం విలీనంపేరుతో సంస్థను నిర్వీర్యం చేసిందని, సంస్థ నిధులను దారిమళ్ళించిందని, సంస్థను తాకట్టుపెట్టిందని ఆయన పేర్కొన్నారు. వారి హయాంలో కొత్తబస్సులు కొనుగోలు చేయలేదని, ప్రయాణీకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించ లేదని, కార్మికుల హక్కులు కాలరాసిందని, వారికున్న సౌకర్యాలు లేకుండా చేశారని ఆయన విమర్శించారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్మికుల సంక్షేమం కోసం, బస్సులను పెంచేందుకు, ఎలక్ట్రికల్ బస్సులు ప్రవేశపెట్టేందుకు ఆలోచిస్తున్నారని, కార్మికులు అలవెన్స్‌లు కూడా పునరుద్ధరించనున్నారని ఆయన వివరించారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికుల నియమకాలు లేనేలేవని, తమ ప్రభుత్వం అందుకు చర్యలు తీసుకోనుందని, సీఎం పాలనాదక్షుడని, ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణ అనుభవజ్ఞుడని, ఆత్మకూరు ఎమ్మెల్యే, రాష్ట్రదేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సీనియర్ నేత అని, వారందరితో ఆత్మకూరు సమస్యలు, రీజనల్‌లో ఆర్టీసీ అభివృద్ధి గురించి చర్చిస్తానని, తనవంతుగా సమస్యలపరిష్కారానికి, సంస్థకు పూర్వవైభవం తెచ్చేందుకు, కార్మికుల సంక్షేమానికి తప్పకుండా కృషిచేస్తానని సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ బీజేపీ అధ్యక్షుడు కంది మల్లికార్జునరెడ్డి, బీజేపీ నాయకులు ఉప్పులూరు నరశింహులు నాయుడు, కంచి సుధాకర్‌రెడ్డి, వాసిపల్లి సుధాకర్ రెడ్డి, డేగా పెంచలరెడ్డి, గౌరవరపు రమణారెడ్డి, బత్తల కృష్ణయ్య, కుంకు బాలయ్య నాయుడు, సంతోష్‌కుమార్, ఇఎంసి జగ్గారెడ్డి, వాయుగుండ్ల ఉమామహేశ్వరరావు, శ్రీనివాసాస్కూల్ కరస్పాండెంట్ గార్లపాటి సురేష్‌బాబు, డిపో ఏఎంఎఫ్ బాబూరావు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్‌కార్యదర్శి ఎన్‌వి.సుబ్బారావు, డిపో నాయకులు ఎం.చిన్నారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బిఎంఎస్ నాయకులు పెంచలరెడ్డి, రాఘవేంద్ర, తాళ్ళూరు చంద్రశేఖర్, కార్మికులు పాల్గొన్నారు.

# పన్నుల చెల్లింపు పై విస్తృతంగా ప్రచారం నిర్వహించండి

## - అదనపు కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో ఏడాది మార్చి చివరికి బకాయిదారులంతా పన్నులను చెల్లించేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అదనపు కమిషనర్ వైఓ నందన్ రెవెన్యూ విభాగం వారిని ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో మంగళవారం వారాంతపు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. అన్ని రకాల ప్రచార మాధ్యమాలు, ఆటోల ద్వారా అన్ని డివిజన్లలో ప్రచారాన్ని నిరంతరం నిర్వహించి వంద శాతం లక్ష్యాలను సాధించాలని సూచించారు. నగరవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ప్రత్యేక పన్ను వసూళ్ల కౌంటర్లను ఏర్పాటు చేసి సంబంధిత రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లకై వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులను సమన్వయం చేసుకొని తాగునీటి కొళాయిల కనెక్షన్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయాల పరిధిలో ప్రతి ఒక్క అడ్మిన్ కార్యదర్శి దైనందిన టార్గెట్లను నిర్దేశించుకుని పన్ను వసూళ్లకు సంబంధించిన వివరాలను సంబంధిత ఆర్ఐకి ప్రతిరోజు నివేదించాలని సూచించారు. పన్నుల వసూళ్లకు ప్రతిరోజు ఉదయం నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. పన్ను బకాయిలు ఉన్న ప్రతి ఒక్క ఆస్తి యజమానికి నోటీసులు జారీ చేసి బకాయిలు రాబట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా అందుబాటులో లేని భవన యజమానులను ఫోన్ ద్వారా సంప్రదించి ఆన్లైన్ పేమెంట్ చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. మొండి బకాయిదారులను గుర్తించి మున్సిపల్ చట్ట ప్రకారం వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, ఆర్ఐలు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంతియాజ్‌కు లా విద్యార్థులు సన్మానం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్ ఆంధ్రప్రదేశ్ చీఫ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎస్.కె ఇంతియాజ్‌ను వీఆర్ లా కళాశాల విద్యార్థులు మంగళవారం ఘనంగా సన్మానించారు. వీఆర్ లా కాలేజ్ నెల్లూరు జ్యూరిస్ ఫియస్టా (52 వార్షికోత్సవం) ఆర్‌విఎస్ కళ్యాణమండపం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌కె ఇంతియాజ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సేవా భావం ఉండాలని సూచించారు. అదేవిధంగా లా విద్యార్థులు కోర్సు పూర్తయిన వెంటనే పేదవాడికి తమవంతు న్యాయ సహకారాలు అందించాలని తెలిపారు.






సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227


# గరుడ వాహనం పై రంగనాథుడు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు మంగళవారం ఫాల్గుణ శుద్ధ పంచమి సంద్భంగా శ్రీ రంగనాథస్వామికి సాయంత్రం గరుడ సేవ పేట ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు విశేషంగా విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొన్నారు. భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంధించారు. ఈ వేడుకకు కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి వారు ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి అమ్మవార్లకు దవనోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి దవనోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు దవణం (సుగంధ్ధాన్ని ఇచ్చే మొక్క)తో అందంగా అలంకరించారు. అనంతరం ఊరేగింపు పై స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చారు. వేడుకలు ముగింపు కార్యక్రమాలకు భక్తులు విశేషంగా తరలి వచ్చారు. భక్తులకు దేవస్తానం వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ వేడుకలు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్వబూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, ఆలయ సిబ్బంది ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం సిద్ద వరపు వెంకటేశ్వర పాలెం గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలు సాగిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు ప్రోహిబిష్ ఎక్సైజ్ నెల్లూరు, కావలి అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అక్రమధ్య విక్రయిస్తున్న రామలింగం నాగార్జున వద్ద 58 మద్యం బాటిల్లను స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనివాసులు ఇఎస్ఎఫ్టి, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్ఐ కావలి ఎం.దేవిక స్టేషన్ సిబ్బంది, నెల్లూరు ఎస్ఐ ఆంజనేయులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.